# త్యాగపూరితమైన జీవితము

## A Sacrificial Life

**పాఠ్యోద్దేశము:** రోమాలో మొదటి పదకొండు అధ్యాయాలనుండి దేవుని వాత్సల్యము లను సంక్షిప్తపరచుట ద్వారా 12-16 వరకు గల అధ్యాయాలను పునః పరిశీలన చేయుట.

## ఉపోద్ఘాతము

*కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది.* రోమా 12:1.

క్రైస్తవులు తిరిగి జన్మించిరి. మనము అబ్రాహామునకు మరియు దేవునికి సంతానమై యున్నాము (గలతీ. 3:26-29). మనం భౌతిక ప్రపంచమును లేదా మన భౌతిక లక్షణాలను మన జీవితాల వాస్తవంగా దృష్టించము; అయిననూ, మనం ఇప్పటికీ మన శరీరాలైన మన దేహమనే నివాసములకు పరిమితం చేయబడినాము (2 కొరింథీ. 4:7; 5:4). భూమి మీద ఉన్న మన మిగిలిన సమయములో త్యాగపూరితమైన జీవితముతో దేవుని వాత్సల్యముల పట్ల మనం ప్రతిస్పందించాలని అపొస్తలుడైన పౌలు మనల్ని బతిమాలుచున్నాడు. మనం మన శరీరములను "నీతి సాధనములు" గా ఉపయోగించాలని అతని భావము (రోమా 6:13). మనము మన విశ్వాసము యొక్క విధేయతకు దాసులమైయున్నాము (రోమా 1:5; 6:16).

*మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము; క్రీస్తుతో కూడ మహిమ పొందుటకు **ఆయనతో** శ్రమపడిన యెడల, క్రీస్తుతోడి వారసులము.* రోమా 8:17.

12వ అధ్యాయము నుండి 16వ అధ్యాయము వరకు, క్రీస్తు సంఘముగా గుర్తించబడిన విశ్వాస సమాజములో ఒక సభ్యునిగా సేవించడమును బట్టి "స్వగర్వము"ను తగ్గించుకోడానికి మనం నడిపించబడ్డాము. యేసు యొక్క ఇతర అవయవాలైన ఇతర సభ్యులకు మన స్వంత భౌతిక ఆసక్తికి మించి గౌరవాన్ని ఇవ్వడం ద్వారా సేవ చేయబద్ధులమైయున్నాము. క్రమశిక్షణా భావములో దేవుని పట్ల మనము పరిశుద్ధమైన జీవితాన్ని జీవించాలి. అక్షరార్థంగా మన శరీరాల్ని ఇతరులకు దాసులుగా చేయడం ద్వారా మనం దేవుని నీతికి దాసులమవ్వాలి. ఇది లోకంలో ఇప్పటికీ "ఆదాము నందు" జీవించుచున్న వారికి వర్తిస్తుంది.

మోషే ధర్మశాస్త్రమువంటి ధర్మశాస్త్రము నుండి మనం విడిపించబడ్డాము. అదే సమయంలో, ప్రభుత్వ అధికారులు దేవునిచేత నియమించబడ్డారని మనం గుర్తించి గౌరవిస్తాం. వారు ఎల్లప్పుడూ న్యాయమైనవారు మరియు పరిపూర్ణమైనవారు కాదని మనం గుర్తిస్తాము; అయిననూ, మనం మన భూలోక నివాసమునందు ఉండగా మనం చేయు సేవ మరొక త్యాగమైయున్నది (13వ అధ్యాయము; 1 కొరింథీ. 6:1). "క్రీస్తునందు" దేవుని వాత్సల్యములు బలహీనులను మరియు బలవంతులను ఒకరికి ఒకరు సేవ చేసుకొనునట్లు అనుమతించును. మన వ్యత్యాసములకు బదులు మనం సహవాసమును కలిగియుండగలము (14 మరియు 15 అధ్యాయములు).

"వారి స్వంత కడుపును" తృప్తిపరచుకొనుటకై "మత వ్యాపారము" నందు "ఇంపుగా మాట్లాడు" ప్రజలను కనిపెట్టి వారి నుండి తొలగిపొమ్మని పౌలు సంఘాన్ని హెచ్చరించాడు (రోమా 16:18). ఈ గొప్ప పత్రిక యొక్క చివరి భాగమునందు మన అభ్యాసమును కొనసాగించుచుండగా ఈ బోధలు కొన్ని తేటపరచును. అయిననూ, మన శరీరాలను యాగంగా సమర్పించాలని మొదట మనం ఒప్పింపబడకుండా, ఈ చివరి ఐదు అధ్యాయాలను ఆనందించలేము.

## పాఠము

మన శరీరాలను సజీవయాగముగాను మరియు పరిశుద్ధమైన యాగముగాను సమర్పించుకొనినప్పుడు దేవుని రాజ్యము యొక్క నిజమైన దృక్పథము క్రైస్తవులకు తేటపరచబడుతుంది. అది ఒక యుక్తమైన సేవ వలె దేవుని చేత అంగీకరించబడే నీతి కార్యమవుతుంది (మత్తయి 6:1; రోమా 12:1). మన శరీరాలను నీతిసాధనములుగా మనం ఉపయోగించినప్పుడు ఫలితము నీతి, సమాధానము మరియు ఆనందమునై యుంటుంది. మనం మన శరీర క్రియలను మరణములోనికి నెట్టివేస్తుండగానే పరిశుద్ధాత్మ మనల్ని పరిశుద్ధతలోనికి నడిపించును. మన స్వంత ఆశలకంటే ఎక్కువగా మనం క్రీస్తుకు దాసులమైయున్నాము. క్రీస్తు మన జీవితాలపై రాజుగా పరిపాలించును.

న్యాయమైన కారణం లేకుండా ప్రజలు సమర్పణ కలిగియుండటానికి ఇష్టపడటం లేదు. క్రైస్తవ శ్రమ యొక్క సందర్భములో కారణమేమిటి? మన శరీరాలను సజీవయాగంగా సమర్పించమని ఏ పరిధిలో పౌలు మనల్ని బతిమాలుచున్నాడు? "దేవుని వాత్సల్యమును బట్టి" అనేది ఒక జవాబైయున్నది. ఈ పత్రికలోని మొదటి పదకొండు అధ్యాయాలు "క్రీస్తునందున్న" క్రైస్తవుల కొరకైన **దేవుని వాత్సల్యమును** గూర్చి ఉన్నాయి. "కాబట్టి" అనే పదము, రోమా 12:1లో "ఊవ్' (ouv) అనే గ్రీకు పదము నుండి తర్జుమా చేయబడింది. పౌలు పత్రికలో ఈ చెప్పపడిన సంగతివరకు మనకు తెలియజేయబడిన దేవుని వాత్సల్యములన్నిటిని "కాబట్టి" అనే పదము ఆవరించియుంటుంది. మరొక ప్రక్క, "ఆయన మూలమునను ఆయన ద్వారాను ఆయన నిమిత్తమును సమస్తము కలిగియున్నవి. యుగముల వరకు ఆయనకు మహిమ కలుగును గాక. ఆమేన్" అని ముందున్న వాక్యాన్ని **"కాబట్టి"** సూచిస్తుంది. రోమా 11:36. దేవుడు మనల్ని సేవ కోసం పిలిచినప్పుడు మన శరీరాలను యాగముగా సమర్పించడానికి ఈ కారణం సరిపోతుంది.

అయిననూ, రోమా పత్రిక యొక్క మొదటి పదకొండు అధ్యాయాలను మనం పునఃపరిశీలన చేయుచుండగా, సేవ కొరకైన దేవుని పిలుపుకు ముందు ఆయన వాత్సల్యము ఉన్నట్లుగా మనం కనుగొంటాము. సత్యాన్ని అడ్డగించి సృజించబడినవాటిని తమకు దేవునిగా చేసుకున్నది ప్రజలే. వారు ఎలా ఉండాలని సృజించబడ్డారో దానికి వ్యతిరేక దిశలో బహుదూరంగా తమ్ముని "తాము" అభివృద్ధిపరచుకున్నారు (ఒకటవ అధ్యాయం). దేవుని అనుగ్రహై శ్వర్యము, సహనము మరియు దీర్ఘశాంతము మనల్ని మారుమనస్సు పొందడానికి నడిపించెను (రోమా 2:4).

లోకంలో "ఆదామునందు" మన పరిస్థితి ఈ క్రింది విధంగా వర్ణించబడింది:

*ఏ భేదమును లేదు; అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవు చున్నారు.* రోమా 3:23.

*ఏలయనగా మనమింక బలహీనులమై యుండగా, క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనుల కొరకు చనిపోయెను.* రోమా 5:6.

*అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మన మింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను.* రోమా 5:8.

మానవాళి మంచి చెడ్డల తెలివిని పొందుకొని తమ పరిపక్వత సమయము నొద్ద పాపులుగా మారడం, ఆదాము యొక్క తప్పిదము వలననే అనేది నిజము. అయిననూ, ఒకవేళ ఈ ప్రజలు దేవుని విషయమై మృతులై పాపము వారిని ఏలునట్లు కొనసాగితే తప్పిదము వీరిదే అవుతుంది. మానవాళికి జీవనియమమును గూర్చి బోధించి సిలువపై చనిపోవుటకు క్రీస్తు రాకముందు ఎప్పుడో దేవుడు మనకు వాగ్దానాలు చేసాడు. ఆ వాగ్దానాలను మనం ఖచ్చితంగా పొందుకొనేలా అవి అబ్రాహాముకు చేయబడ్డాయి. వాగ్దానాలు క్రియా న్యాయము కంటే విశ్వాస న్యాయము ద్వారా చేయబడ్డాయి (రోమా 4:16). ఈ వాగ్దానములు మనకు క్రీస్తును మరియు పరిశుద్ధాత్మను ఇరువురిని ఇస్తాయి.

క్రైస్తవులైన మనం మన శరీరాలను సజీవ యాగంగా సమర్పించాలని లేఖనాలు తెలియజేసే విన్నపాన్ని ఎందుకు అంగీకరించాలి? ఎందుకంటే క్రీస్తు మన కొరకు చనిపోవడానికి ముందు మనము పాపులుగా మరణశిక్ష క్రింద ఉన్నాము. మనము మన భౌతిక శరీరాలలో జీవిస్తుండగా క్రీస్తు ప్రేమ మన కార్యాలను తప్పక నియంత్రించాలి.

*క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది; ఏలాగనగా అందరి కొరకు ఒకడు మృతిపొందెను గనుక అందరును మృతిపొందిరనియు, జీవించువారిక మీదట తమ కొరకు కాక, తమ నిమిత్తము మృతిపొంది తిరిగి లేచినవాని కొరకే జీవించుటకు ఆయన అందరి కొరకు మృతిపొందెననియు నిశ్చయించుకొనుచున్నాము.* 2 కొరింథీ. 5:14, 15.

క్రీస్తు మన కొరకు చనిపోయెను; అయిననూ, దేవుని యొక్క పాప మరణ నియమము ప్రకారము, ఇప్పటికీ మనం చనిపోవడం అవసరమైయున్నది. కాని క్రైస్తవులమైన మనం విశ్వాసమును మారుమనస్సును వృద్ధిపరచుకున్న తర్వాత దేవుడు దానిని మనకు చాలా సులభం చేసియున్నాడు. మన బాప్తిస్మముల యందు మన ప్రాచీన స్వభావముల మరణము, త్వరితమైన సున్నతి మరియు మహిమకరమైన పునరుత్థానము ఉన్నాయి (కొలొస్స. 2:11). దేవుని వాత్సల్యమును బట్టి మన కోసం సంపూర్తిచేయబడే క్రొత్తజన్మ ఒకటి ఉంది. విధేయతకు దాసునిగా మారడానికి అది మననుండి విశ్వాసమును మరియు తగ్గింపుగల హృదయమును కోరుతుంది. రోమా 6:3-16 చూడుము.

మనం ఇప్పుడు దేవుని విషయమై సజీవులము, కాని ఇది మన స్వంత శక్తి వలన పూర్తి చేయబడలేదు. మృతులైన మనుష్యులకు శక్తి ఉండదు. శక్తి సువార్తయందు ఉన్నది. సువార్త అనునది దేవుని వాత్సల్యము యొక్క శుభవర్తమానమైయున్నది. దేవుని వాత్సల్యము మనల్ని మన ప్రస్తుత స్థితియైన "క్రీస్తునందు" ఉంచెను. క్రైస్తవులైన మనం మన శరీరాలను పరిశుద్ధతలో సమర్పించుటకు ఇష్టపడకూడదని ఏదైనా కారణం ఉన్నదా? ఇది జవాబు చెప్పడానికి తేలికైన ప్రశ్నే, కాని చేయడానికి కష్టము. ఇది కష్టమైనందువలననే, విశ్వాస మూలమున నీతిమంతునిగా తీర్చబడుట అనే సిద్ధాంతములో మన కోసం దేవుని వాత్సల్యము పనిచేయడం కొనసాగుతుంది. ఈ సిద్ధాంతము మన విశ్వాసము వలన పనిచేయడం ప్రారంభించినప్పుడు అది మనకు దేవునితో సమాధానాన్ని ఇస్తుంది. ఇది మనం మన శరీరాలతో ఆయనకు సేవ చేయడానికి మరింత ఇష్టపడునట్లు సహాయం చేస్తుంది -యాగంగా సమర్పించుకొను విషయంలో కూడా ఇది మనకు సహాయం చేస్తుంది.

మన ద్వంద్వ స్వభావాన్ని తిరిగి జ్ఞాపకం చేసుకుందాము. మనం "ప్రపంచ దృక్పథము" నుండి తొలగించబడి యున్నాము కాని మనకు ఇప్పటికీ అదే శరీరమున్నది. తిరిగి జన్మించేది మన అంతరంగ పురుషుడైయున్నాడు.

*మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను, కాగా మనస్సు విషయములో నేను దైవనియమమునకును, శరీరవిషయములో పాపనియమ మునకును దాసుడనైయున్నాను.* రోమా 7:25.

క్రీస్తు ద్వారా దేవుడు ఈ స్వభావంతో ఉన్న ప్రజల కోసం ప్రత్యేకంగా రూపొందించ బడిన ఒక క్రొత్త రాజ్యాన్ని ఈ లోకంలో స్థాపించాడు. తమ శరీరాలను తమ మనస్సులు పర్యవేక్షించాలని కోరుకొను ప్రజలకోసం "క్రీస్తునందు" అనే రాజ్యము రూపొందించ బడింది. అంతరంగ పురుషునియందు దేవుని నియమంతో ఆనందకరంగా ఏకీభవించి శరీర అవయవాల్లో విభిన్నమైన

నియమాన్ని కలిగియున్న ప్రజల కోసం "క్రీస్తునందు" అనే రాజ్యము రూపొందిచబడింది. క్రైస్తవులకు ఈ స్వభావము ఉన్నది; ప్రతిఫలంగా మనకు ఎల్లప్పుడూ నీతిమంతునిగా తీర్చబడటమనేది అవసరము (రోమా 5:18). ఇది క్రైస్తవులందరి పరిస్థితియైయున్నది. క్రీస్తు నీతివంతమైన జీవితాన్ని అనుగ్రహిస్తాడు.

*ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను.* *రోమా 4:25.*

నీతిమంతునిగా తీర్చబడటం అంటే అర్థమేమిటి? ఎరుగక చేసిన పాపములు మరియు బలహీనతవలన చేసిన పాపములకు బదులుగా, మనము దేవునితో సమాధానమును కలిగియున్నాము. మనము వాస్తవంగా నీతిమంతులము కానప్పటికినీ, మనము నీతిమంతులుగా లెక్కించబడ్డాము. అంటే మనము మరణానికి తగినవారమై నప్పుడు మనము సజీవులమయ్యాము. మనం పరిశుద్ధాత్మ సన్నిధిని ఆనందించగల మార్గము నీతిమంతునిగా తీర్చబడటం మాత్రమే, ఎందుకంటే దేవుని దృష్టిలో మనం 100% నీతిమంతులుగా ఉండగలిగే మార్గము ఇది మాత్రమే (1 యోహాను 1:7; 3:7). యేసుక్రీస్తు మన అతిక్రమములను బట్టి చనిపోయాడు. ఆయన మనల్ని రాజువలె నడిపించడానికి మరియు ప్రధాన యాజకునిగా మనకు సేవ చేయడానికి తిరిగి లేచాడు. మాంసయుక్తమైన శరీరములో మనం జీవించునంత కాలము మనం నీతిమంతునిగా తీర్చబడుస్థితిని కలిగియుండాలి.

అవే కారణాల కోసం మనం మోషే ధర్మశాస్త్రమునుండి విడిపించబడ్డాము; అంటే మన ద్వంద్వ స్వభావమును బట్టి క్రైస్తవులు గనుక ఆ ధర్మశాస్త్రము క్రింద ఉన్నట్లయితే, పాపులుగా శిక్షించబడతారు.

*మీరు కృపకే గాని ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు గనుక పాపము మీ మీద ప్రభుత్వము చేయదు.* *రోమా 6:14.*

కాని మన శరీరాలను సజీవయాగంగా ఎందుకు సమర్పించాలి? మనం దేవుని కోసం పనిచేయడానికి ఆయనకు మనం అవసరమనా? అవును మనం ఆయనకు సేవ చేయాలని కోరుతున్నాడు; అయిననూ, ఇంతకంటే మరిన్ని కారణాలున్నాయి. ఇది మన కోసం వ్యక్తిగతమైనది. మరలా, ఇది మన ప్రస్తుత ద్వంద్వ పరిస్థితి దగ్గరకు వెనక్కి వెళుతుంది. మన అంతరంగ పురుడు ఆనందకరంగా దేవుని నియమంతో ఏకీభవిస్తాడు; అయిననూ, "వేరొక నియమము నా అవయవములలో ఉన్నట్టు నాకు కనబడుచున్నది" (రోమా 7:23).

ఆదాము స్వభావమునందు ఏమి జరుగుచున్నదో వివరించే వాటిని ధర్మ శాస్త్రమును బట్టి పౌలు మాట్లాడుచున్నాడు. క్రీస్తు నందు దేవుని నియమంతో మనం ఆనందకరంగా ఏకీభవించినప్పటికినీ, క్రైస్తవులు ఏమాత్రము తృప్తిపరచు కోడానికి వీలులేని పాపపు స్వభావము ఇది (రోమా 13:14). ఈ యుద్ధాన్ని గనుక మన అంతరంగ పురుషుడు గెలవకపోతే, మనం పాపానికి దాసులమవుతాము.

*లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించుకొందురో, అది చావు నిమిత్తముగా పాపమునకు గాని, నీతి నిమిత్తముగా విధేయతకేగాని దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరా?* *రోమా 6:16.*

మనం మన శరీరాలను తప్పక ఉపయోగించాలి లేదంటే మన శరీరాలు మనల్ని ఉపయోగిస్తాయి. శరీర కార్యాలను మనం చంపగలిగేలా "క్రీస్తునందు" అనే రాజ్యము దేవుని వాత్సల్యముతో ఏర్పాటుచేయబడింది. మనం స్వేచ్ఛాపరులము. మనం జీవనియమమును అనుసరించడానికి స్వేచ్ఛాపరులమై పాప మరణ నియమాల నుండి విడుదల కలిగియున్నాము. "క్రీస్తునందు" ఉన్న జీవ నియమాలను మనం అన్వయించుకోవడానికి పరిశుద్ధాత్మ మనల్ని నడిపించి సహాయము చేయును. మనం దేవుని కుమారులుగా వృద్ధిచెందడానికి మరియు ఆయనకు సేవ చేయడానికి విడుదల కలిగియున్నాము (రోమా 8:12-15).

దేవుడు మనల్ని సృజించడంలో ఉన్న ఆయన ఉద్దేశము ఏమిటంటే మనం ఆయన పిల్లలమైయుండాలి. ఆయన ఉద్దేశాన్ని నెరవేర్చడానికి ఆయన ఎంచుకున్నది ఏమిటంటే - పరిపక్వత గల ప్రజలందరిని అవిధేయతలో మూసివేయడము, అందుచేత అందరి పట్ల ఆయన కరుణను చూపగలడు (రోమా 9:16; 11:32). దేవుని ఉద్దేశాన్ని నెరవేర్చడంలో ఉన్న ఆయన ఎంపిక ఇప్పుడు మనం క్రీస్తుతో కూడ శ్రమపడటానికి పిలుస్తుంది, అందును బట్టి మనం తర్వాత మహిమపరచబడతాము. మన భౌతిక మరణం తర్వాత శక్తియందు మన ప్రస్తుత శరీరము యొక్క పునరుత్థానములో మహిమ ఉండియుండగా, దేవుని మహిమ కొరకు మన శరీరాలను సజీవయాగంగా సమర్పించడానికి మనం భయపడకూడదు. మనం మన శరీరాలను భౌతిక మరణము నుండి రక్షించుకోలేము, మరియు ఈ పాపపు శరీరము నుండి మనం విడిపించబడు ప్రక్రియ ఇదే గనుక మనం రక్షించుకోవాలని కూడా కోరుకోము (రోమా 8:23).

అవును, దేవుడు ఈ లోకంలో మనం ఆయనకు సేవ చేయాలని కోరుతున్నాడు. అయితే మనం ఆయనకు తన కుమారులవలె సేవ చేయాలని కోరుచున్నాడు. మన శరీరాలను సేవ చేయడానికిని, నీతికి సాధనములుగాను మనం ఉంచాలని ఆయన మనల్ని కోరుచున్నాడు (లూకా 9:57-62). మనం గనుక దీనిని చేయకపోతే మనం వాటిని పాపం కోసం వాడతామని ఆయనకు తెలుసు. అప్పుడు ఫలితమేమై యుంటుందంటే మనం పాపానికి దాసులమవుతాము. కాబట్టి, మన శరీరాలను సజీవముగాను పరిశుద్ధముగాను సమర్పించుట వలన దేవుని వాత్సల్యము

మనం విడుదల కలిగినవారముగా ఉండునట్లు అనుమతించును. మనపై మరింత కరుణను మరియు ప్రేమను చూపించిన దేవునిపట్ల ఇది మన యుక్తమైన సేవగా మారుతుంది.

*క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపు వాడెవడు? శ్రమయైనను బాధయైనను హింసయైనను కరువైనను వస్త్రహీనతయైనను ఉపద్రవమైను ఖడ్గమైనను మనలను ఎడబాపునా? రోమా 8:35.*

మన అంతరంగ పురుషుని జీవితమును వదిలివేయమని దేవుడు మనల్ని అడగలేదు. మన బాహ్య పురుషుని జీవితాన్ని వదిలివేయమని ఆయన మనల్ని అడుగవచ్చు (హెబ్రీ. 10:32-39). మనం గనుక మనకొరకైన దేవుని ఉద్దేశాలను, అవకాశాలను, వాగ్దానాలను మరియు వాత్సల్యములను అర్థం చేసుకొంటే నీతి నిమిత్తం యాగమయ్యే అవకాశమును బట్టి మనం ఆనందిస్తాము. ప్రజలు విని, నమ్మి తాము అర్థంచేసుకున్న దానియందు విశ్వాసమును కలిగి యుండకపోతే, రోమా పత్రిక యొక్క ఈ చివరి ఐదు అధ్యాయాలలో దేవుడు మనల్ని అడిగిన విధానంలో వారు క్రీస్తుకు సేవ చేయడానికి నిరాకరిస్తారు.

మొదటి పదకొండు అధ్యాయాలలో వెల్లడైన వాత్సల్యములయందు విశ్వాసమును కలిగియుండుటకై నిర్ణయించుకుందాము. అప్పుడు, చివరి ఐదు అధ్యాయాలలో సూచించబడిన త్యాగపూరితమైన సేవలో మన శరీరాలను ఉపయోగించడానికి అవసరమైన ఆత్మీయ బలాన్ని మనం కలిగియుంటాము. ఈ కార్యక్రమము ఒక మర్మముగా ఉన్నది, మానవాళికి తెలియకుండా యుగాలుగా ఇది ఒక రహస్యంగా దాచబడియున్నది. అయితే ఇప్పుడు మనం విశ్వాసపు విధేయతలోనికి నడుచునట్లు మనకు ఇది కనుపరచబడింది. మనం ఈ సువార్త చేత స్థాపించబడియున్నాము (రోమా 16:25-27).

## చర్చకోసం ప్రశ్నలు

1. క్రైస్తవులైన మనం మన శరీరాలు సజీవయాగంగా సమర్పించడానికి మనల్ని నడిపించాల్సింది ఏమిటి?
2. రోమా పత్రిక యొక్క చివరి ఐదు అధ్యాయాలలో సమర్పించడానికి మనము అడుగబడే కొన్ని విధానాలను పేర్కొనుము
3. ఈ చివరి ఐదు అధ్యాయాలను మనం ఆనందించక మునుపు మనం మొదటిగా ఒప్పింపచేయబడవలసింది ఏమిటి?
4. రోమా 12:1లో ఉన్న “కాబట్టి” అనే పదం ఏమి చూపిస్తుంది?
5. రోమా పత్రికలోని మొదటి పదకొండు అధ్యాయాల నుండి దేవుని ప్రసిద్ధమైన వాత్సల్యములను కొన్నింటిని పేర్కొనుము.
6. క్రైస్తవులమైన మనం తిరిగి జన్మించిన తర్వాత కూడా మన కొరకు దేవుని వాత్సల్యములు ఎందుకు తప్పక పనిచేయుట కొనసాగాలి?
7. దేవుడు మోషేకిచ్చిన ధర్మశాస్త్రము నుండి ఒక క్రైస్తవుడు ఎందుకని తప్పక విడుదల కలిగియుండాలి?
8. మన శరీరాలను సజీవ యాగంగా సమర్పించాలని దేవుడు ఎందుకు అడుగు చున్నాడో వివిధ కారణాలను పేర్కొనుము.
9. మన శరీరాలను గనుక మనం యాగంగా సమర్పించకపోతే, క్రైస్తవులుగా మనకిప్పుడు ఏమి జరుగును?
10. దేవుడు తన బిడ్డల్ని వదిలివేయమని ఎన్నడూ అడగనిది ఏమిటి?